# India and France hold Strategic Dialogue

January 08, 2021

## వ్యూహాత్మక చర్చలు జరిపిన భారత్ మరియు ఫ్రాన్స్

జనవరి 08, 2021

భారత్ మరియు ఫ్రాన్స్‌లు తమ వార్షిక వ్యూహాత్మక చర్చలను 7 జనవరి 2021న న్యూఢిల్లీలో జరిపాయి. భారతీయ ప్రతినిధి బృందానికి జాతీయ భద్రతా సలహాదారు శ్రీ అజిత్ దోవల్ నేతృత్వం వహించగా, ఫ్రెంచ్ ప్రతినిధి బృందానికి ఫ్రాన్స్ అధ్యక్షుని దౌత్య సలహాదారు శ్రీ ఇమాన్యుయల్ బోనె సారథ్యం వహించారు.

ఉగ్రవాద నిరోధం, సైబర్ సెక్యూరిటీ, రక్షణ సహకారం, మారిటైమ్ సెక్యూరిటీ, ప్రాంతీయ మరియు ప్రపంచ అంశాలు అలాగే ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సహకారం సహా విభిన్న అంశాలపై ఇరు పక్షాలు చర్చలు జరిపాయి. భారత్-ఫ్రాన్స్ వ్యూహాత్మక భాగస్వామ్యానికి సంబంధించి తమ తమ దేశాలు ఇస్తున్న అత్యున్నత ప్రాధాన్యతను ఇరు పక్షాలు పునరుద్ఘాటించాయి అలాగే ఇరు దేశాల మధ్య అభిప్రాయాల కలయికను ప్రధానంగా ప్రస్తుతించాయి.

ఈ చర్చల అనంతరం, శ్రీ బోనె ప్రధాన మంత్రి, రక్షణ శాఖ మంత్రి మరియు విదేశీ వ్యవహారాల మంత్రి మరియు విదేశాంగ కార్యదర్శులను కలుసుకున్నారు. "ఫ్రాన్స్ మరియు భారత్: స్థిరమైన మరియు సుసంపన్న ఇండో-పసిఫిక్ కోసం భాగస్వాములు" అనే అంశంపై వివేకానంద ఇంటర్నేషనల్ ఫౌండేషన్‌లో కూడా ఆయన ప్రసంగించారు.

**న్యూఢిల్లీ**

**జనవరి 08, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.